పారదర్శకమైన లోపాలు లేని ఓటర్ల జాబితా లక్ష్యం:కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : పారదర్శకమైన లోపాలు లేని ఓటర్ల జాబితా లక్ష్యంగా చర్యలు చేపడుతు న్నామని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ఎస్ఎస్ఆర్ -2024 పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎనిమిదవ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక ఓటర్ల జాబితా తయారు లక్ష్యంగా అందరూ సహకరించాలని, క్లైమ్స్ అందిన వాటికి తొలగింపుల విషయంలో నోటీసులు ఇచ్చి నిర్ధారణ అనంతరం రికార్డు ఫైల్ చేసి అనంతరం ఇఆర్ఓ తొలగింపులు చేపట్టనున్నారన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గత ఎస్ఎస్ఆర్ నుండి నేటి వరకు తొలగించిన ఓటర్ల జాబితాలో పరిశీలన చేపట్టామని, ప్రతి బిఎల్ఓ రిజిస్టర్ నిర్వహించాలని పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, సహకరించాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీ నాయకుల అభిప్రాయాలు, రెప్రెజెంటేషన్లు పరిగణలోకి తీసుకుని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తుది ఓటర్ జాబితా తయారు చేస్తామని పేర్కొన్నారు. ఇంటింటి ఓటర్ల వెరిఫికేషన్ నేటివరకు రిపోర్టు మేరకు జిల్లాలో 28 ఆగస్టు 2023 నాటికి 17,32,448 ఓటర్లు నమోదు కాగా నేటి వరకు ఓటర్ల వెరిఫికేషన్ 99.70 శాతం పూర్తయిందని తెలిపారు. సెప్టెంబర్ 6 నాటికి 6,7,8 ఫారం లకు సంబంధించి చాలా మేరకు వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 9,10,11 ఎబి ఫారాలు అన్ని రాజకీయ పార్టీ నాయకులకు హార్డ్ కాపీలను, వారి మెయిల్ కు సాఫ్ట్ కాపీని పంపించాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి తప్పులు లేని ఓటర్ జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని సూచించారు. ఎక్కడైనా ఫారం 7 లో రెండు శాతం కన్నా ఎక్కువ మార్పులు ఉంటే ఈ ఆర్ఓలు స్వయంగా పరిశీలించాల్సి ఉంటుందని, ఫారం 6 లో నాలుగు శాతం కన్నా ఎక్కువ ఉన్నచో ఏఈఆర్ఓ లు స్వయంగా పరిశీలించాల్సి ఉంటుందని తెలిపారు. క్లైమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పై పూర్తి బాధ్యత ఏఈఆర్వో లదే అని గుర్తెరిగి జాగ్రత్తగా పరిశీలించి చర్యలు చేపట్టాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ రానున్న సెప్టెంబర్ 29వరకు ఉంటుందని 2 కిమీ పరిధి , 1400 ఓటర్ల కన్నా ఎక్కువ వుంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు, మర్జింగ్ వంటి ప్రక్రియ జరగనుందని జాబితా తయారు కావాలని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిన సమాచారాన్ని ఎఇఆర్ఓ లు అందించేలా వుండాలని అన్నారు. ప్రతి ఫిర్యాదు సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపట్టనున్నామన్నారు. ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురితం అయ్యే నాటికి సున్నా ఓటర్లు, ఒకే ఇంటి నంబర్ పై పదిమందికి పైన ఓటర్ లాంటివి ఉండరాదని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ముసాయిదా ఓటర్ జాబితా తయారవ్వాలి అని సూచించారు.ఈ సందర్భంగా వైసీపీ ప్రతినిధిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు అసలైన ఓటర్లు కాకుండా బోగస్ ఓటర్లు ఉన్నారని పిస్తే పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి పులివర్తి సుధ, మానోహరాచారి, బిజెపి నుండి వరప్రసాద్ ఇండియన్ కాంగ్రెస్ నుండి రవి, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ సురేష్, ఏఈఆర్ఓ లు శిరీషా, వెంకటరమణ, ఎన్నికల తహశీల్దార్ సురేష్ , డి.టి లు కిరణ్మయి పాల్గొన్నారు.

సీపీఐ బస్సు యాత్ర ముగింపు సభకు తరలి రావాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పిలుపు

విశాలాంధ్ర -చిత్తూరు: 'రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి..' అంటూ సీపీఐ చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం తిరుపతిలో జరిగే ముగింపు సభకు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నేతలు తరలి రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిలుపు నిచ్చారు. గురువారం ఈ బస్సు యాత్ర చిత్తూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా మహిళా సాధికారత పాలకుల నిర్లక్ష్యం అనే అంశంపై చిత్తూరులో జరిగిన మహిళా సదస్సులో పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన ఈ యాత్ర శుక్రవారం తిరుపతి జరిగే భారీ బహిరంగ సభతో ముగుస్తుందని. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా, సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర నేతలు హాజరు హాజరుకానున్నారని, ఈ ముగింపు సభకు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు నేతలు అభిమానులు మహిళలు తరలి రావాలన్నారు. తిరుపతి నగరం పార్టీ కార్యకర్తల నినాదాలతో హెూరెత్తితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో చలనం వస్తుందని, ఈ సభను ప్రతి కార్యకర్త విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

శ్రీనివాస సేతు ప్రెస్ట్ రెస్సింగ్ పనులు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి నగరం తిరుపతి శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా జరుగుతున్న ప్రెస్ట్ రెస్సింగ్ పనులు తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ ఎం.డి హరిత గురువారం పరిశీలించారు. ఈ నెల 15 లోపు అన్ని పనులు పూర్తి కావలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 18వ తేది ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిం చేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా ప్రెస్ట్ రెస్సింగ్ పనులను మరో మూడు రోజుల్లో పూర్తి చేసి తారు రోడ్డు పనులను చేపట్టాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు రాత్రింబవళ్లు పనులను పర్యవేక్షిస్తూ పనుల వేగవంతానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీనివాస సేతుపై ఆకర్షణీయమైన లైటింగులు ఏర్పాటు చేయాలని, చక్కని సుందరీకరణ పెయింటింగ్స్ వేయించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ ప్రతినిధి బాలాజీ వున్నారు.

స్విమ్స్‌లో ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో ఈ నెల 8వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు శ్రీ పద్మావతి ఆడిటోరియంలో కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి పార్లమెంట్ సభ్యులు డా.యం. గురుమూర్తి హాజరుకానున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సదా భార్గవి సభాధ్యక్షులుగా పాల్గొన నున్నారని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్‌వికుమార్ తెలిపారు.

పౌష్టికాహారంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం మాసోత్సవాల సందర్భంగా కామరాజు నగర్ బలిజ స్ట్రీట్ కొండ్ల పుత్తూరు అంగన్‌వాడీ కేంద్రాలలో జరుగుతున్న పోషణ వేడుక కార్యక్రమానికి సిడిపిఓ కె పద్మజా హాజరై గర్భిణీలు , బాలింతలు, మహిళలు, చిన్నపిల్లలు కుటుంబంలోని సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన పోషక ఆహారం గురించి, చిరుధాన్యాల ఆవశ్యకత వాటిలో ఉండే పోషక విలువల గురించి, ప్రతిరోజు ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వండే విధానం ఏ పాత్రల్లో వండాలి? ఈ ప్లాస్టిక్ పాత్రల్లో నిల్వ ఆహారం ఉండడం వలన కలిగే దుష్పరిణామాలు వివరించి అందరూ మంచి పోషక విలువలు ఉండే ఆహారం ప్రతిరోజు తీసుకోవడం ద్వారా వారి ఆరోగ్యం బాగుంటుందన్నారు. రోజువారి ఆహారంలో చిరుధాన్యాలను భాగం చేసుకోవాలని వాటిలో ఉండే పోషక విలువలు కుటుంబంలో అందరికీ అందే విధంగా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఐదు రకాల రంగుల్లో ఉండే కూరగాయలను చిరుధాన్యాలను వారంలో కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, తెలుపు, నారింజ రంగులు ఉండాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్ర లబ్దిదారులు చిరుధాన్యాలతో తయారుచేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను వాటి తయారీ విధానం గురించి అందరికీ అర్థమయ్యే విధంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు గీతాంజలి, సంధ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, అంబికా ఈశ్వరి, దుర్గ పాల్గొన్నారు.

చింతా మోహన్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-వాకాడు: మండల కేంద్రమైన వాకాడులో మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ చింతామోహన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింత మోహన్ మాట్లాడుతూ ఈ దేశం బాగుపడాలన్న ఈ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అప్పుడు అన్ని సమస్యలు తీరడమే కాకుండా విభజన చట్టంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కాంగ్రెస్ ఎప్పటికీ కట్టుబడి ఉందని ఈ ప్రాంతంలో రావలసిన దుగరాజపట్నం పోర్ట్,గూడూరు నుండి రైల్వే లైన్,ఇస్కు ఎరువుల కర్మాగారం ఎన్నో పథకాలను నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పక్కన పెట్టి కల్లబొల్లి మాటలు చెప్పి ఈ ప్రాంత ప్రజలను బిజెపి నాయకులు ఇటి వైసిపి నాయకులు నిలువునా ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు సంక్షేమ పథకాలు తిరిగి ప్రవేశ పెట్టడమే కాకుండా ఇప్పుడు ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు ప్రభుత్వ పరంగా అందిస్తున్న పథకాలను వైసీపీ ప్రభుత్వం 27 పథకాలను రద్దు చేసి పేదలకు తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రద్దయిన పథకాలను తిరిగి ప్రవేశ పెడుతూ ప్రతి పేదవాడిని లక్షాధికారిగా చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ పదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేని లోటు ప్రజలకు స్పష్టంగా అర్థమైందని అందుకే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని కచ్చితంగా 2024లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చింతామోహన్ తెలిపారు.ఆయన వెంట పంత శ్రీనివాసులు,బోలా చంద్ర శేఖర్,పోతయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

టీడీపీ నేత షాకీరాలిని పరామర్శించిన బొజ్జల సుధీర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి షాకీరాలీని గురువారం ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరామర్శించారు. షాకీరాలీ రెండు రోజుల కిందట గుండెపోటుకు గురయ్యారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ సకాలంలో వైద్యం అందడంతో షాకీరాలీ ఆస్పత్రిలో కోలుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్విమ్స్ ఆస్పత్రికి వెళ్లి షాకీరాలీని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

నేడు నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర -బాలాయపల్లి : నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు వెంకటగిరి లో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి బంగ్లా లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని మండలం లోని ప్రతి ఒక్క నిరుద్యోగి ఉపయోగించుకోవాలని జయంపు పిఏసిఎస్ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళా కు రిజిస్ట్రేషన్ చేసుకోకపోయిన హాజరు కావచ్చని తెలిపారు.

అనాథ బాలిక ఐసిడిసికి అప్పగించిన వైద్యులు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: తిరుపతి మెటర్నటీ హాస్పిటల్ వద్ద ఉన్న గుర్తు తెలియని బాలికను ఆ ఆసుపత్రి వైద్యులు ఐసిడిసి సిబ్బందికి అప్పగించిన ఘటన గురువారం చోటు చేసుకుంది. తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథి కథనం మేరకు గురువారం ఉదయం తిరుపతి మెటర్నటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న గార్డెన్ వద్ద 45 రోజుల వయసు గల ఓ పాప ఏడుస్తూ ఉండడాన్ని అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది గమనించారు. వెంటనే ఆ పాపను ఆసుపత్రి అధికారులకు అప్పచెప్పారు. దీనిపై స్పందించిన ఆసుపత్రి అధికారులు పాపను ఐసీడీసీ సిబ్బందికి అప్పగించారు. పాప ఎవరు, అక్కడ ఎందుకు వదిలారు, తదితర వివరాలను పోలీసుల సహాయంతో ఆసుపత్రి అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఏది ఏమైనా ముక్కుపచ్చలారని పసిపాపను దయనీయ పరిస్థితుల్లో అక్కడ వదిలి వెళ్లడం బాధాకరమని ఆస్పత్రి అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆసుపత్రి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలు ద్వారా పూర్తి విచారణ చేపడతామన్నారు.

ఎస్సి బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన ఏఎస్‌డబ్ల్యూవో

విశాలాంధ్ర కథనంపై స్పందన

విశాలాంధ్ర- సత్యవేడు: మండల పరిధిలోని ఇరుగుళం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సత్యవేడు ఏఎస్డబ్ల్యూఓఎస్ కృష్ణ పరిశీలించారు. హాస్టల్లో 35 మంది హాజరయ్యారని నమోదు చేశారని ఒకరు లేరు అన్న శీర్షికన 'విశాలాంధ్ర'లో గురువారం వార్త కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఏఎస్‌డబ్ల్యూ కృష్ణ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి వసతులను పరిశీలించారు.హాస్టల్ భవనం మరమ్మతుకు గురి కావడంతో దీన్ని బాగు చేయడానికి అవసరమైన నిధులు కోసం ఉన్నతాధి కారులకు నివేదిక పంపామన్నారు. నిధులు మంజూరు కాగానే పూర్తిస్థాయిలో మరమ్మతు చేయిస్తా మన్నారు. పిల్లల హాజరుకు సంబంధించి బయోమెట్రిక్ విధానం జరుగుతుందన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేదన్నారు.అయితే బుధవారం సెలవు రోజు కావడంతో పిల్లలు మధ్యాహ్నం భోజనం త్వరగా ముగించుకొని సమీప ప్రాంతంలోనికి ఆడుకోవడానికి వెళ్లారే తప్ప ఇండ్లకు వెళ్లడానికి అనుమతి లేదన్నారు.పైగా హాస్టల్లో ఉంటున్న పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నామన్నారు.తదనంతరం పిల్లలకు అందుతున్న ఆహారం తదితర వివరాలను ఆరా తీశారు.ఈ పరిశీలనలో హాస్టల్ ఇంచార్జ్ వార్డెన్ రవి ఉన్నారు.

మంత్రిని కలిసిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ నాయకులు గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె రోజాను ఆమె స్వగృహంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు ఇచ్చిన వినతి పత్రం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని, గత 29 సంవత్సరాలుగా మహా జననేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం జరుగుతోందని, ఆనాడు ముఖ్యమంత్రి అయిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విధంగా 2007 సంవత్సరంలో ఉషా మేర కమిషన్ ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రిపోర్ట్ ని కేంద్రానికి పంపించారని, గతంలో ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పులివెందుల ఇడుపులపాయ లో వైసీపీ ప్లీనరీ సమావేశంలో వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారన్నారు. జనాభా ప్రకారం ఎస్సి లోని 59 కులాల కు 15శాతం రిజర్వేషన్లు గా వర్గీకరించి న్యాయం చేయాలని కోరుతున్నామని మంత్రికి వినతి పత్రం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కో ఇంచార్జ్ వెంబడి రాధాకృష్ణ మాదిగ కో ఇంచార్జ్ పులిగుంట్ల గోపి, జిల్లా అధ్యక్షుడు వేలూరు రాజేంద్ర మాదిగ నగిరి నియోజకవర్గ ఎంఎస్ పి ఇంచార్జ్ వావిళ్ళ శివయ్య, మాదిగ తిరుపతి జిల్లా నాయకులు ధారా జానకిరామ్, నింద్ర మండలం ఎంఎస్ పి ఇంచార్జ్ బాణాల మురళి మాదిగ, పుత్తూరు మండలం ఎంఆర్‌పిఎస్ ఇంచార్జ్ పునబాకు ముని వేలు మాదిగ, ఉపాధ్యక్షులు పవన్ కుమార్ మాదిగ, వెంకటేష్ మాదిగ , వడమాల పేట మండలం ఎంఎస్ పి ఇంచార్జ్ మధు మాదిగ, ఉపాధ్యక్షులు పత్రి గోవిందరాజులు మాదిగ, ప్రధాన కార్యదర్శి తులసీరామ్ మాదిగ, మణి మాదిగ పాల్గొన్నారు.

చిలమనూరులో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలం లోని చిలమనూరు పంచాయతీ లో గురువారం గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వెంకటగిరి సమన్వయ కర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా గొల్లగుంట లో విద్యుత్ తీగలు ఇళ్ళు పైన ప్రమాదకరం గా ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకొని రాగా స్పందించిన ఆయన సత్వరం సమస్య ను పరిష్కరించాలని విద్యుత్ అధికారులు ను ఆదేశించారు.జగనన్న లేఔట్ లో నిర్మాణాలు కు అటవీ అధికారులు అడ్డు జగనన్న లేఔట్ నందు సుమారు 40కుటుంబాలకు పట్టాలు రెవిన్యూ అధికారులు మంజూరు చేసారని కానీ ఇళ్ళు కట్టనివ్వకుండా అటవీ అధికారులు అడవి అంటున్నారని నేదురుమల్లి కి గిరిజనులు విన్నవించుకున్నారు. స్పందించిన ఆయన తహసీల్దార్ ను నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ విషయం ఉన్నతాదికారులు తో సమస్య ను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడూరు బాస్కర్ రెడ్డి,ఏ యం సి చైర్మన్ సింగంశెట్టి భాస్కర్ రావు,జయంపు సొసైటీ అధ్యక్షుడు వెందోటి కార్తిక్ రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు దేవికా చౌదరి మల్లెమాల గోపి కృష్ణా రెడ్డి,సర్పంచ్ సురేష్ రెడ్డి, ఎంపీటీసీ సురేంద్ర రెడ్డి తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ రవీంద్ర బాబు,,ఎపిఓ మృత్యుంజయవైస్సార్సీపీ నాయకులు, మండల అధికారులుపాల్గొన్నారు.

చెన్నారెడ్డి కాలనీ రోడ్ పనులు త్వరగా చేపట్టాలి: కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి నగరంలోని చెన్నారెడ్డి కాలనీ నుండి టిటిడి అటవీ శాఖ కార్యాలయం మీదుగా హరేరామ హరేకృష్ణ మార్గంను కలుపుతూ ఏర్పాటు చేస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులను ఇంజినీరింగ్, టిటిడి అధికారులతో కలసి పరిశీలిస్తూ త్వరగా పనులను చేపట్టాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. డిఎఫ్ఓ ఆఫీసు వద్ద కౌంపౌండ్ ను కొంత మేర తొలగించి పనులు ప్రారంభించిన వెంటనే డిఎఫ్ఓ కార్యాలయానికి కొత్త కౌంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేయించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రోడ్డు పూర్తి అయితే చాలా ప్రాంతాలకు ఈ రహదారి సౌకర్యవంతంగా వుంటుందని చెబుతూ, మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులు త్వరితతిన పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశిం చారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీరు మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రా మి రెడ్డి ఉన్నారు.

వైభవంగా గోకులాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో గురువారం గోకులాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని బిక్షాల గాలిగోపురం వద్ద ఉన్న సప్త గోకులం, దక్షిణ గోపురం వద్ద సప్త గోకులం, భరద్వారతీర్థంలోని గోశాలలో ఈ వేడుకలు చేశారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో గోమాతలను పూజించారు. భరద్వాజతీర్థంలోని ప్రధాన గోశాలలో గోవులకు విశేష అలంకారాలు చేసి సంప్రదాయ పద్ధతిలో పసుపు, కుంకుమ పెట్టి అలంకారాలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం గోమాతలకు నైవేద్యం నివేదించారు. తదుపరి గోశాల లోని కృష్ణ భగవాన్ కి అలంకారాలు చేసి విశేష పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, డిప్యూటీ ఈవో జె. వెంకటసుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూకరత్నం, ఏఈవో కృష్ణారెడ్డి, గోశాల ఇంచార్జ్ సురేష్ రెడ్డి, ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి, అర్చకులు రామ్ నాథన్ గురుకుల్, వేద పండితులు శివకుమార్ శర్మ, పరిచారికులు రాకేష్ శర్మ, మహేష్, సుదర్శన్ నాయుడు, దాము పాల్గొన్నారు.

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : ఆది గురువు జగద్గురు అయిన శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంచిపెట్టి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మునికృష్ణా రెడ్డి మాట్లాడుతూ అష్టమి తిథి రోహిణీ నక్షత్రం నాడు జన్మించిన శ్రీకృష్ణుడు ప్రపంచానికి మహత్తరమైన భగవద్గీతను అందించారని భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి నాడు వ్రతం ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం కురుక్షేత్రంలో సువర్ణ దానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సున్నపు లక్ష్మీపతి రెడ్డి మప్పేటి కళ్యాణ్ కుమార్ రెడ్డి , శ్రీకాళహస్తి మాజీ పాలకమండల్ సభ్యులు అత్యంజేరి బాలాజీ, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు రమణ అన్న గంధం చంద్ర, కాకి హరి శేఖర్, మహిళా విలేకరులు యాసీన్ చాన్ బేగం, వన్ని రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చింతకాయల సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శివారెడ్డి, పుదురు శ్రీనివాసులు, చెంచు రెడ్డి రెడ్డి, ఎంఆర్‌సి పట్టణ అధ్యక్షులు ఈర్ల రాజా, మనోహర్ యతీష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర- నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలోని రాజగోపాలపురం రామాంజనేయ స్వామి ఆలయం వద్ద గురువారం స్థానిక యాదవ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భారతాల సాయికిషోర్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలను సంజీవయ్య తన పార్టీ నేతలతో కలిసి సమర్పించారు. 500 మంది మహిళలు స్వామివారికి కుంకుమ పూజ చేశారు సుమారు వెయ్యి మంది పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణుని నగరోత్సవం కన్నుల పండుగగా నాయుడుపేట పట్టణ పురవీధులలో నిర్వహించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక,వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి పట్టణ జెసిఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్ , వైసీపీ నాయకులు, కౌన్సలర్లు, యాదవ సంక్షేమ సంఘ నాయకులు జనార్ధన యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, నటరాజ్ యాదవ్, ప్రదీప్ యాదవ్ పాల్గొన్నారు.

ఉత్తమ గురువుకు ఘనసన్మానం

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు జ్యోతిరావు పూలే బాలుర గురుకుల ఉత్తమ అవార్డు గ్రహీత, ప్రధానాచార్యులు శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. గురువారం బాలుర గురుకుల పాఠశాలలో స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ గురువుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ రవి హాజరయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున మంత్రి ఆర్కే రోజా, కలెక్టర్ వెంకటరమణారెడ్డి,డీఈవో శేఖర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రధాన ఆచార్యులుగా సేవా పురస్కారాన్ని శ్రీనివాసులు అందుకున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో సత్యవేడు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రయ్య,ఉపాధ్యక్షులు నాగరాజు,ప్రధాన కార్యదర్శి సోము రెడ్డి ఉత్తమ అవార్డు గ్రహీత శ్రీనివాసరావుకు పూలమాల దుశాలవాతో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈఓ రవి మాట్లాడుతూ గురుకుల పాఠశాలకు శ్రీనివాసరావు అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు.విద్యార్థుల భద్రత పట్ల,ఆరోగ్యం పట్ల ఆయన చొరవ చూపడం,టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను రాబట్టడంలో ఆయన విశేష కృషి చేశారని తెలిపారు.ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ అవార్డును బహుకరించిందన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రయ్య మాట్లాడుతూ శ్రీనివాసరావు ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు వరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీనివాసరావు,సలీం భాష,ఉపాధ్యాయులు దండపాణి, హరి, సురేష్, మురుగన్,సురేష్ కుమార్, భరణి,బేబీ,పల్లవి పాల్గొన్నారు.

గోసంరక్షణ బాధ్యత భారతీయులందరిది..

- సాహివాల్ గోసంతతి అభివృద్ధి కోసం కేంద్రం రూ.40 కోట్ల గ్రాంట్
- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : ఎస్వీ గో సంరక్షణశాల, సప్త గోప్రదక్షిణ మందిరంలో ఘనంగా గోకులాష్టమి వేడుకలు.గోవు హిందువులకు తల్లి లాంటిదని, భగవంతునితో సమానంగా పూజలు చేస్తారని, అలాంటి గోవును సంరక్షించుకోవాల్సిన బాధ్యత భారతీయులందరిపైనా ఉందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. గోకులాష్టమి సందర్భంగా గురువారం టీటీడీ ఎస్వీ గోసంరక్షణశాలలో గోకులాష్టమి-గోపూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అలిపిరి వద్దగల సప్త గోప్రదక్షిణ మందిరంలో వేణుగోపాల స్వామికి విశేషంగా అభిషేకం చేశారు. గోశాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ గోశాలలో సాహివాల్ గోసంతతి అభివృద్ధి కోసం చేపడుతున్న చర్యలను గుర్తించి రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ.40 కోట్ల గ్రాంట్ అందించిందని వెల్లడించారు. టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర గోశాలలో గోకులాష్టమి సందర్భంగా గోపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. టీటీడీ కొన్ని సంవత్సరాలుగా గోసంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందని చెప్పారు. గోమాత విశిష్టతను తెలిపేలా అవసరమైన రైతులకు గోవులను దానంగా ఇస్తున్నట్టు చెప్పారు. పూర్వపు రోజుల్లో ప్రతి రైతు ఇంట్లో గోవులు ఉండేవని, గతంలో ఒట్టిపోయిన గోవులను రైతులు గోశాలకు ఇస్తే, వాటిని సంరక్షించేవారని వివరించారు. గతంలో తాను చైర్మన్ గా ఉన్నప్పుడు వందే గోమాతరం పేరుతో అంతర్జాతీయ సదస్సు నిర్వహించామని, ఇద్దరు నోబెల్ గ్రహీతలు కూడా ఇందులో పాల్గొని గో ఉత్పత్తులు మానవాళికి ఏ విధంగా ఉపయోగపడతాయనే విషయంపై చర్చిం చారని చెప్పారు. ఇలాంటి సదస్సులు మరిన్ని నిర్వహిస్తామ న్నారు.ముందుగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి కళాకారులు కోలాటాలు, పిల్లనగ్రోవులు, భజన బృందాలతో ఘనంగా స్వాగతం పలికారు. గజరాజులకు చెరకు, పండ్లు అందించిన అనంతరం వేణుగోపాల స్వామివారిని చైర్మన్ దర్శించుకున్నారు. అక్కడినుంచి గో మందిరానికి చేరుకుని, గోవు, దూడకు శాస్త్రబద్ధంగా పూజలు నిర్వహించి

పూల దండలు వేసి, నూతన వస్త్రాలు సమర్పించారు. దాణా, మేత తినిపించి పాలు సేకరించా రు. అనంతరం గో సంరక్షణ శాలలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర దివ్య మహా మంత్ర యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలో చైర్మన్ పాల్గొన్నారు. తరువాత వేంకటేశ్వర దివ్య మహామంత్ర లిఖిత జపం పుస్తకాలను స్థూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ గో సంరక్షణ కమిటీ సభ్యులు శ్రీ రామ్ సునీల్ రెడ్డి, సివిఎస్ఓ నరసింహ కిషోర్, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ రెడ్డి, డిప్యూటీ ఈవో శాంతి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీకృష్ణుడి బొమ్మల కొలువు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రాజా వీధిలో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీకృష్ణుడి బొమ్మల కొలువు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గూడూరు రాజా వీధిలో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం వద్ద స్థానికుల ఆధ్వర్యంలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీకృష్ణ భగవానుడి విశిష్టత తెలియజేస్తూ ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆన్మాల్ బ్యాండ్, పండరి భజనలతో శ్రీకృష్ణుడి గ్రామోత్సవం పట్టణ పురవీధుల్లో సాగింది. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించి అన్న ప్రసాదాలు స్వీకరించారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

చిత్తూరులో సీపీఐ ర్యాలీ దృశ్యాలు

జగనన్న ప్రభుత్వంలో పేదలందరికీ లబ్ధి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : జగనన్న ప్రభుత్వం లో రాష్ట్రంలోని పేదలందరికీ, అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతోందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడు అన్నారు. గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమం లో భాగంగా గురువారం మండల కేంద్రం లోని బైరెడ్డిపల్లె లో గడప గడప కు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన కార్యక్ర మాల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు వివరించారు. ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎం. కృష్ణమూర్తి, దయా నంద గౌడు, ఎంపీపీ ఎం రెడ్డెప్ప, తదితర నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెదురుకుప్పంను తిరుపతిలో విలీనం చేయాల్సిందే..

- మూడో రోజు కొనసాగిన ఆమరణ నిరాహారదీక్ష
- పొన్నా యగుంధర్ కు క్షీణిస్తున్న ఆరోగ్యం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జీడి నెల్లూరు నియోజకవర్గ పరిధిలో వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాలను తిరుపతి జిల్లాలో విలీనం చెయ్యాల్సిందేనని అప్పటివరకు దీక్ష కొనసాగి స్తానని జనసేన నియోజకవర్గ బాధ్యులు పొన్నా యగుంధర్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష గురువారం మూడోరోజు కొన సాగింది. ఆయన చేస్తున్న దీక్ష కు విద్యార్థులు, సంతబయలు, చవటగుంట యువత,టిడిపి,బిజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. పొన్నా యగుంధర్ మూడు రోజులు గా దీక్ష చేస్తున్న క్రమంలో ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నట్లు వైద్యులు చెప్పినట్లు సమాచారం.స్థానిక ఎస్సై దీక్షా శిబిరాన్ని సందర్శించారు.అనంతరం జనసేన రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి, రాయలసీమ కోఆర్డినేటర్ ఆకుల వనజ, వీర మహిళలు లక్ష్మీ,వనజ దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆకేపాటి సుభాషిణి మాట్లాడుతూ స్థానిక నియోజకవర్గ స్థాయి లో ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం ప్రజల సమస్యలను పక్కన పెట్టి విహారయాత్రలు చెయ్యడం దురదృష్టకరం అన్నారు. ఈ కార్యక్రమంలో యతీశ్వర్ రెడ్డి, రాఘవ, పురుషోత్తం, కావలి సతీష్, కోలా జయచంద్ర, హనుమంత రెడ్డి, లక్ష్మీ పాల్గొన్నారు.

పంట సస్య రక్షణలో మిత్ర పురుగుల నిష్పత్తి ఎక్కువగా ఉండేలా చూడాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: పంట సస్య రక్షణలో దిగుబడికి దోహదం చేసే మిత్ర పురుగులు అధికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హేమలత అన్నారు. గురువారం మండలం లోని డీఎం పురం ఆర్బీకే పరిధిలోని కేఎం పురం గ్రామ సమీంలో రైతు లకు పొలంబడి కార్యక్ర మం నిర్వహించి ఖరీఫ్ సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంట సాగులో శత్రు పురుగులు కన్నా మిత్ర పురుగులు అధికంగా ఉంటే ఎటువంటి సస్య రక్షణ చర్యలు అవసరం లేదని అన్నారు. లింగకర్షక బుట్టలు, పసుపు జిగురు పళ్లాలు సమగ్ర పంట సస్యరక్షణ ప్లాట్‌లో ఉంచడం వల్ల కాండం తొలుచు రెక్కపురుగులు, ఆకుముడత రెక్కపురుగు, సుడిదోమ లాంటి శత్రు పురుగులు ఉధృతిని గమనించి సస్య రక్షణ చర్యలు చేపట్ట వచ్చన్నారు. అనంతరం రైతులకు సస్య రక్షణపై ప్రయోగాత్మకంగా అవగాహనలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు గాయత్రి, హేమాద్రి,ఆర్బీకే సిబ్బంది,మునికృష్ణ కుసుమ ప్రసన్న పొలంబడి రైతులు దామురెడ్డి,నటరాజరెడ్డి, సోమశేఖర్, భూపాల్, రాజేష్, సంపత్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో కృష్ణాష్టమి సందడి

విశాలాంధ్ర -కార్వేటినగరం: కార్వేటినగరంలో టీటీడీ అనుబంధంలో ఉన్న ప్రముఖ వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమని వేడుకలకు సిద్దమైంది. ఈ సందర్భంగా గురువారం వేకువ జామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, కొలువు, అర్చన వంటి నిత్యకైంకర్యాలను చేప ట్టారు. అనంతరం మూలవిరాట్‌ను పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆదరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం 10 నుంచి 11 గంటల వరకు రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి ఉత్సవ మూర్తులకు వేదపండితులు వేద మంత్రాల నడుమ స్నపన తిరుమంజనం కౌర్వహించారు. సాయంత్రం 5.30 నుంచి 6.30 వరకు టిటిడి వేద పండితులు వేద మంత్రాల నడుమ ఆస్థానం, పురాణ పఠనం నిర్వహించారు. అనంతరం రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలుడు తిరుచివాహనంపై ఆశీనులై ఆలయ మాడ వీధుల్లో విహరించారు. దీంతో భక్తులు కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. -అలరించి నృత్యనివేదన ప్రతి ఏడాది ప్రకారం బొబ్బిలి వంశస్తులైన బొబ్బిలి రంగారావు దత్తపుత్రుడు బొబ్బిలి ప్రసాద్ వేణుగోపాల స్వామి సమీక్షంలో చేసిన నాట్యం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ప్రతి ఏడాది తన వంశస్తులు మొక్కుబడి ప్రకారం కృష్ణాష్టమి నాడు తన నృత్యప్రదర్శన చేయడం ఆనవాయితీ అన్నారు. నాట్యాన్ని తిలకించడానికి పలు మండలాల నుంచి భక్తులు తరలిరావడం విశేషం ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ రమేష్‌బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ఎనర్జీ ఎంప్లాయీస్ వెల్ ఫేర్ అసోషియేషన్ అడ్వైజర్ గా హరిప్రసాద్

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎనర్జీ ఎంప్లాయిస్ వెల్ ఫేర్ అసోషియేషన్ 381/2022 అనే రాష్ట్ర స్థాయి సంస్థకు అడ్వైజర్ గా చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలం, చారాల గ్రామ పంచాయతీకి చెందిన ప్రముఖ మానవతా వాది, సీనియర్ జర్నలిస్ట్, ప్రజా సేవకుడు, ఉత్తరాది హరిప్రసాద్ ను నియమిస్తూ ఆ సంస్థ అధ్యక్షులు అందె రాజేష్ నుండి ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ఉత్తరాది హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై, విద్యుత్ ఉద్యోగుల సమస్యల పై, విద్యుత్ చౌర్యం పై న్యాయ పోరాటం చేస్తామని, సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్స్ సమస్యల పైన పోరాటం చేపడతామని ఆయన అన్నారు. తనపై నా సిద్ధాంతాల పైన నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన అందె రాజేష్ కి ఉత్తరాది హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఆర్‌వి సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు బాలాజీ కోఆపరే టివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సూపర్ బజార్ సమీపంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అదేవిధంగా రిమ్మర్స్ ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాలలో విద్యార్థు లకు అన్నదానం పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు భారీ కేక్ ను కట్ చేసి శ్రేయోభిలాషులకు అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, మల్లికార్జున, అలీ, దేవేంద్ర, నగేష్, రఫీ, ఢిల్లీప్, చలపతి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కాగృహాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: అర్హులైన ప్రతి పేదవాడికీ పక్కాగృహాలు మంజూరు చేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం మండల పరిధిలో సూరయ్యపాళ్లె ఎస్టీకాలనీని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ఆదేశాల మేరకు హౌసింగ్ అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరుని గుర్తించి పక్కాగృహాలు అందించాల్సిన బాధ్యత హౌసింగ్ అధికారులపై ఉందని ఏఈ యోగేంద్రనాయుడుకు తెలిపారు.. గత వారంలో డిప్యూటీ సీఎం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి నప్పుడు గ్రామస్తులు తీసుకొచ్చిన సమస్యలపై సత్వరమే స్పందించిన మంత్రి సూరయ్యపాళ్యెం. ఎస్టీకాలనీలో అర్హులను గుర్తించి ఇళ్లపట్టాలు, పక్కాగృహ నిర్మాణాలతో పాటు, ఎస్టీలు అనుభవంలో ఉంటున్న భూములకు పట్టాలు అందించాలని ఆదేశించినట్లు గుర్తు చేశారు. వివాహాలు అయిన వారిని విధిగా గుర్తించి రేషన్ కార్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. అదే విధంగా ఇళ్లపై వెళ్లుతున్న విద్యుత్ తీగలను తొలగించాలని విద్యుత్ ఏఈ రియాజు తెలిపారు. అనంతరం ఎస్టీ కాలనీ లో పర్యటించి పలు సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎంపీపీ కార్తీక్ రెడ్డి, సర్పంచ్లు ధనశేఖర్వర్మ, శేఖర్రెడ్డి, లోకనాధనాయుడు, వైసీపీ నాయకులు ధన్రాజ్, అర్జునయ్య, సచివాలయ సిబ్బంది. వలంటీర్లు, పలువురు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ ఉచిత ఆరోగ్య రథం తో పేద ప్రజలకు మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం మున్సిపాలిటీ డీకే పల్లి లో ఎన్టీఆర్ ఉచిత ఆరోగ్య రథం ద్వారా 152 మంది ప్రజలకు ఉచితంగా చికిత్స అందించామని, ఎన్టీఆర్ వైద్య సేవకు విశేష స్పందన వచ్చిందని, కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డీకే పల్లిలో గురువారం ఎన్టీఆర్ ట్రస్ట్ తరుపున ఏర్పాటు చేసిన ఉచిత వైద్య సేవా కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజుకుమార్ తెలిపారు. వైద్య రథం ద్వారా పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తు న్నామని ఆయన పేర్కొన్నారు. ఎన్.టి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుమలలోశ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. గోగర్భం డ్యామ్ చెంతగల ఉద్యానవనంలో కాళీయమర్ధనుడు అయిన శ్రీకృష్ణునికి ఉదయం పంచాభిషేకాలు చేశారు. అనంతరం అక్కడ ఉట్లోత్సవం నిర్వహించారు. ఆ తరువాత ప్రసాద వితరణ జరిగింది. ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, విజివో బాలి రెడ్డి దంపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద రాత్రి 8 నుండి 10 గంటల నడుమ శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతంగా తిరుమంజనం, ద్వాదశ ఆరాధన నిర్వహిస్తారు. అనంతరం ప్రబంధ శాత్తుమొర, గోకులాష్టమి ఆస్థానం ఘనంగా చేపడతారు.కాగా, శుక్రవారం తిరుమలలో సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల మధ్య అత్యంత వైభవంగా ఉట్లోత్సవం నిర్వహిస్తారు. శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ ఈ ఉట్లోత్సవాన్ని తిలకిస్తారు. ఈ కారణంగా ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర -పులిచెర్ల కల్లూరు: పులిచెర్ల లో గురువారం కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వ హించారు. ఉదయం కలశ స్థాపన కళ్యాణ ఉత్సవం నిర్వ హించారు. అనంతరం కుంకు మార్చన జరిపి భక్తి గీతాలను ఆలపించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితు లు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.

వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర- పులిచెర్ల కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎనిమిదో తరగతి విద్యార్థు లు వ్యవసాయం పై క్షేత్రస్థాయిలో సందర్శిం చారు. వ్యవసాయంలో వరి సాగు గురించి రైతు లతో ముచ్చటించి సా గు విధానాన్ని తెలుసుకున్నారు. వరి సాగులోనారు పోయడం, దుక్కులు దున్నడం, నాట్లు వేయడం, పంట కలుపు విధానం, పంట కోతలు పంట దిగుబడి ఖర్చులు, ఆదాయం తదితర వాటి గురించి క్షేత్రస్థాయిలో పరిశీ లిస్తూ రైతుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తరగతి గదిలో పాఠ్యాంశాలతో పాటు క్షేత్ర స్థాయిలో సందర్శనతో పూర్తి స్థాయిలో విద్యార్థులు అన్ని విషయాలు తెలుసుకొని సమగ్రంగా అవగాహన ఏర్పడుతుందన్నారు.

నడకదారిలో బోన్ లో చిక్కిన ఐదో చిరుత

- ఆపరేషన్ చిరుత కొనసాతుంది- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుమల :అలిపిరి నడక మార్గంలో గురువారం తెల్లవారు జామున మరో చిరుత బోన్ లో చిక్కింది. అటవీ శాఖ టీటీడీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ చిరుతలో భాగంగా ఐదో చిరుత బోన్ ట్రాప్ లో పడింది. అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో వెళ్లే భక్తులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు, భక్తుల భద్రత విషయంలో రాజీ పడేది లేదని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చెప్పారు. తిరుమల మొదటి ఘాట్ రోడ్డు ఏడవ మైలు నరసింహస్వామి ఆలయం సమీపంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో చిక్కిన చిరుతను గురువారం చైర్మన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, రాత్రి పన్నెండు ఒంటి గంట మధ్య ఈ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో మరో చిరుత చిక్కిందన్నారు. రెండు నెలల్లో చిక్కిన ఐదవ చిరుత అన్ని తెలిపారు. ప్రయాణికుల భద్రత విషయంలో భక్తుల క్షేమం విషయంలో, వారి సౌలభ్యం కోసం టీటీడీ ఎంత పటిష్టమైన చర్యలు తీసుకుంటుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే అన్నారు. అటవీశాఖ అధికారుల సహకారంతో, దాదాపు 300 మంది అటవీ సిబ్బంది నిరంతర పర్యవేక్షణలో అలుపెరగకుండా ఆపరేషన్ చిరుత కొనసాగు తుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా టీటీడీ ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో నిరంతర కృషి జరుగుతోందని చెప్పారు. ఈ కారణంగానే ఐదవ చిరుతను ఈ రోజున పట్టుకున్నారన్నారు. ఇప్పటివర కు ఇద్దరు పిల్లలు చిరుత పులి దాడికి గురైతే, అందులో ఒక పాప మరణించినట్లు తెలిపారు. ఆ తర్వాత మరింత అప్రమత్తతో నడక దారిలో నడుస్తున్న భక్తులను గుంపులు గుంపులుగా ప్రయాణించమని, వారితో పాటు తోడుగా భద్రత సిబ్బందిని పంపి, ధైర్యాన్ని నింపే ఏర్పాట్లు చేసామన్నారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు మాత్రమే చిన్న పిల్లలు నడిచేందుకు అనుమ తిస్తున్నామని తెలిపారు.భక్తులలో ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం నిన్నటి నుంచి చేతి కర్రలు కూడా ఇవ్వడం ప్రారంభిం చామన్నారు. భక్తులకు భద్రతా సిబ్బం ది తోడుగా ఇచ్చి, అదనపు భద్రత కల్పిస్తూనే అదనంగా కర్రలు ఇస్తున్నట్లు చెప్పారు. భక్తుల భద్రత విషయంలో టీటీడీ ఎంతో బాధ్యతా యుతంగా పనిచేస్తుందనడానికి ఇది ఒక ఉదాహరణ అన్నారు. ఆపరేషన్ చిరుత నిరంతరాయంగా కొనసాగుతుందని వివరిం చారు. చైర్మన్ వెంట జేఈవో వీరబ్రహ్మం, టీటీడీ డీఎఫ్ఓ శ్రీనివాసులు, అటవీశాఖ డీఎఫ్ఓ సతీష్ రెడ్డి, విజివో బాలి రెడ్డి, ఏవీఎస్వో సతీష్, ఇతర అధికారులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు చేయాలి

విశాలాంధ్ర-పలమనేరు: ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర సమస్యల సాధన కోసం రాష్ట్ర జిల్లా సంఘాల యూనిట్లు మరియు సోదర సంఘాలతో కలిసి ఐక్య పోరాటాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్ల సంఘం పలమనేరు శాఖ అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ రెడ్డి, వెంకట ముని కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పెన్షనర్ల సంఘం కార్యాల యంలో పెన్షనర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 వ పిఆర్ సి లో పెన్షనర్లు చాలా నష్టపోయారని రాబోయే 12 వ పిఆర్‌సి లో అయినా మంచి ఫలితాలు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసి సాధించే వరకు కృషి చేయాలని కోరారు.పెన్షన్ విధి విధానాలపై అవగాహన తరగతులు, హెల్త్ కార్డులు కొత్తవారు పొందేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గురుమూర్తి శెట్టి, రత్నారెడ్డీ, కోశాధికారి దవనముని ప్రసంగించారు.

ఎక్సైజ్ డిపార్టుమెంట్ భారీ తనిఖీలు

విశాలాంధ్ర -గుడిపాల : డిప్యూటీ కమిషనర్ ఆఫ్ స్పెషల్ ఎన్‌ఫోర్సు మెంట్ బ్యూరో పి. నాగయ్య ఆధ్వర్యం లో మండలంలోని నరహరి పేట చెక్ పోస్ట్ వద్ద ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. చెక్ పోస్ట్ సిబ్బంది, అధికారులను వివరాలు తెలుసుకొని సుంకము సక్రమంగా చెల్లిస్తున్నారా? లేదా అన్న విషయాలను పరిశీలిం చారు, తమిళనాడు రాష్ట్రం నుంచి అక్రమ మద్యాన్ని నిరోధిం చేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెక్ పోస్ట్‌లో వాహనములను తరవుగా తనిఖీ చేయాలని చెక్ పోస్ట్ సిబ్బందికి అధికారులు సూచించారు.

రేపు జాతీయ లోక్ ఆదాలత్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :ఈ నెల 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, రాజీ మార్గమే రాజా మార్గం అని, కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్టు సముదాయం నందు ఈ నెల 9న జరుగు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోవు సెప్టెంబర్ 9 వ తేదీన జరిగే నేషనల్ లోక్ అదాలత్ విజయవంతం చేసే విధంగా అన్ని శాఖలకు తెలిపామన్నారు. ఈ అవకాశాన్ని వినియో గించుకొని కేసుల నుంచి ఉపశ మనం పొందాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించుకోవడానికి సహక రిస్తూ లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయాలని, "రాజీమార్గమే రాజ మార్గంగా" ఎన్నుకొని ఎక్కువ కేసులను పరిష్కరించుకోవడానికి దోహద పడాలని కోరారు. ఈ లోక్ అదాలత్ కి కోర్టులో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసుల్లో కక్షిదారులను ఒప్పించి అధిక సంఖ్యలో వాటిని రాజమార్గంలో పరిష్కరించడానికి సమిష్టి కృషి అవసరమని తెలిపారు. కావున కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, జాతీయ లోక్ అదాలత్‌ని విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి పిలుపునిచ్చారు.

గుండె ఆగింది.. చిరునవ్వు చెదిరింది..!

- చంద్రగిరిలో విలేకరి మరణంతో విషాదం
- లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: ప్రతి నిత్యం ప్రజా సమస్యలను తెర మీదకు తీసుకువచ్చి పరిష్కారం దిశగా పాటు పడే ఓ పత్రికా విలేకరి గుండె ఆగింది. కడుపు నిండుగా కష్టాలు దాగివున్నా చెరగని చిరునవ్వుతో సమాజ శ్రేయస్సు కోసం పరితపించిన ఆయన చిరునవ్వు చెదిరింది. పాతికేళ్లుగా పత్రికా రంగంలో విలేకరిగా పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు అందుకున్న ఆ వ్యక్తి కనుమరుగయ్యాడు. సుదీర్ఘ కాలం విలేకరిగా పనిచేసిన ఆయన మరణంతో చంద్రగిరి మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పత్రికా రంగంలో పనిచేస్తున్న ఆయన పట్ల అభిమానంతో ఎంతో మంది పెద్దలు వచ్చినా పూలమాల వేసి నివాళులు అర్పించి వెళ్లారు. అయితే అతి చిన్న వయస్సులో రాజకీయాల్లోకి వచ్చిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాత్రం ఆ కుటుంబం పట్ల మానవత్వం చాటుకున్నారు. పత్రికా విలేకరిగా తన కలం నుంచి వచ్చిన వార్తా కథనాలతో ఎంతో మంది కష్టాలు తీర్చిన ఆయన కుటుంబం ఆర్థికంగా కష్టాల పాలు కాకూడదని తనవంతుగా ఒక లక్ష రూపాయలు సాయం చేసి ఆదుకున్నారు. మండల కేంద్రంలో పనిచేసే ఓ పత్రికా విలేకరి మరణిస్తే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పందించిన తీరుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ పనపాకం పేటకు చెందిన ఆవుల నాదముని యాదవ్ పాతికేళ్లుగా వివిధ రకాల దినపత్రికల్లో విలేకరిగా విధులు నిర్వహించారు. ఆంధ్రప్రభ, విశాలాంధ్ర, ఆంధ్రభూమి, సూర్య, మనం వంటి దిన పత్రికల్లో పనిచేసిన ఆయన ఎంతో మంది ప్రజల కష్టాలను తన వార్తల రూపంలో అధికారులు, ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్లి పరిష్కారం చేయించారు. చంద్రగిరి మండల పరిధిలో సుదీర్ఘ కాలంగా పత్రికా రంగంలో పనిచేసిన ఆయన బుధవారం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. సమాచారం తెలిసిన వెంటనే తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ ఇంటికి చేరుకుని కుటుంబానికి ధైర్యం చెప్పారు. పత్రికారంగంలో పనిచేసి ఎంతో మందికి తెలియకనే సాయం చేసిన వ్యక్తి అకస్మాత్తుగా మరణించడం తీరనిలోటని సంతాపం వ్యక్తం చేశారు. ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని భావించిన మోహిత్ రెడ్డి వ్యక్తిగతంగా లక్ష రూపాయలు అందించి ఆదుకున్నారు. పత్రికా విలేకరిగా పనిచేస్తూ మరణించిన నాదముని యాదవ్ కుటుంబం పట్ల మానవత్వం చాటిన మోహిత్ రెడ్డి సేవా గుణం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. కాగా పత్రికారంగంలో పనిచేసే వారికి అధిక ఒత్తిడి, ఆలోచనల కారణంగా ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని, తరచుగా వైద్య పరీక్షలు చేసుకుంటూ తగు జాగ్రత్తలు పాటించాలని మోహిత్ రెడ్డి సూచించారు.

అర్హులందరికీ సామాజిక భద్రతా పింఛన్లు
-బియ్యపు పవిత్రారెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సామాజిక భద్రతా పింఛన్లు అందజేస్తామని వైసీపీ తొట్టం బేడు మండల బాధ్యులు బియ్యపు పవిత్రారెడ్డి పేర్కొన్నారు. తొట్టంబేడు మండలంలో నూతనంగా పింఛను మంజూరైన 155 మంది లబ్ధిదారులకు గురువారం ఆమె నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పవిత్ర మాట్లాడుతూ గతంలో పింఛను తీసుకోవాలంటే ఊర్లో ఎవరో ఒకరు చనిపోతే గాని ఇచ్చేవారు కాదన్నారు. ఇపుడు జగనన్న ప్రభుత్వం అలా కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక లబ్ధిదారునికి వాలంటీరు వ్యవస్థ ద్వారా తలుపు తట్టి మరీ పెన్షన్లను అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల కన్వీనరు ఉన్నం వాసుదేవనాయుడు, జడ్పీటీసీ మునిరత్నం, ఎంపీడీవో సురేష్ బాబు, ఈవో పీఆర్డీ తరుణాక్షరెడ్డి, కన్నలి భాస్కర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ప్రేమ, కొన్నలి రమేష్, ఎంపీటీసీలు గురుస్వామి నాయుడు, నరసింహులు, రవీంద్ర నాయుడు, గురుమూర్తి, సుబ్రమణ్యం, సర్పంచ్‌లు వెంకట రమణారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, సుబ్రమణ్యం, కృష్ణమూర్తి, రాజ్ ప్రకాష్, సుబయ్య, నాగరాజు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ: టీడీపీ

విశాలాంధ్ర - నారాయణవనం : రాష్ట్ర భవిష్యత్ కోసం టీడీపీ ని ఆదరించాలని నారాయణ వనం మండలం రాజులకండ్రిగ గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు భాస్కరన్ అధ్యక్షతన 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ నిర్వహిం చారు. ఆ పార్టీ సత్యవేడు ఇంచార్జ్, ఎమ్మెల్యే అభివృద్ధి డాక్టర్ హెలెన్ డోర్ టూ డోర్ రిజిస్ట్రేషన్ చేసిన వారికీ సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ టీడీపీ హామీలు ఇస్తున్న పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ లను వివరించారు. గ్రామాలు అభివృద్ధి జరగాలన్న యువత కి ఉద్యోగాలు రావాలన్నా, పవర్ చార్జీలు తగ్గాలన్న, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రావాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మునిస్వామి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కందసామి, పార్లమెంట్ ఎస్సీ సెల్ వైస్ ప్రసిడెంట్ షణ్ముఖం, యూనిట్ ఇంచార్జ్ కిల్లరి విజయ్, బాలచంద్రనాయుడు, ముని వేలు, సాయి, వెంకటేష్, తిరుపతి, గురు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైస్కూలులో పౌష్టికాహార వారోత్సవాలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం: (శ్రీసిటీ) సహకారంతో బాల్ రక్షా భారత్(సేవ్ ది చిల్డ్రన్), చిన్నపాండురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం పెద్ద పాండూరు హైస్కూల్ లో పౌష్టికాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆరోగ్య కేంద్రం నుంచి అధ్యక్షత వహించిన ఆరోగ్య అధికారి లావణ్య గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి పౌష్టికహారం తీసుకుని, ఆరోగ్యకర జీవన విధానాలు పాటిస్తూ ఆరోగ్యకర సమా జాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. మోండలేజ్ -బాల్ రక్షా భారత్(సేవ్ ది చిల్డ్రన్) వారు చాలా ఉపయోగకర సేవలు అందిస్తున్నారని, అన్ని ప్రత్యేక ఆరోగ్య దినోత్సవాలు నిర్వహిస్తూ గ్రామ స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని అందరూ వారి సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ హేమంత్ మాట్లాడుతూ భారదేశంలో దాదాపు గత 40సంవత్సరాలు గా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు పౌష్టి కాహార వారోత్సవాలు జరుపుకుంటున్నామని, ప్రజలందరికీ మంచి పౌష్టికా హారం, ఆరోగ్యకర జీవన విధానాల పట్ల అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ముఖ్యంగా గర్భవతులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతూ ఉంటారని దీని వల్ల రక్తహీనత బారిన పడే అవకాశం ఉందని, ఈ సమస్యని అధికమించాలంటే మంచి సమతుల్య పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పౌష్టికాహారం గురించి వివరణ ఇచ్చారు. తరువాత రకరకాల చిరు దాన్యాలతో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేసి వాటి లాభాలు వివరించారు. చిన్నా పాండురు ఆరోగ్య అధికారి లావణ్య పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పిల్లలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింత లు, కిశోర బాలికలు, బాలరాక్ష భారత్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ హేమంత్, సూపరు వైజర్సు కిరాణ కుమారి రాజేష్, సుబ్రహ్మణ్యం, తులసి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - రామచంద్రపురం: మండలం లోని సి రామాపురం సమీపంలోని వెలసిన చిన్మయి వేణుగోపాల స్వామి ఆలయం నడవ లూరు, సూరావారిపల్లి, చల్లా వారిపల్లి, సొరకా యలపాళ్యం, పద్మావల్లీ పురం, బొప్పరాజు పల్లి, రాయలు చెరువు, పలు గ్రామాల్లో శ్రీకృష్ణ ఆలయాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక లు పురస్కరిం చుకొని గురువారం సాయం త్రం ఘనంగా పూజలు చేసి వేడుకలు నిర్వ హిం చారు. ముందు ఆలయాలను శుద్ధిచేసి విద్యుత్ దీపాలతో అలంకరణ చేసి చలువ పందిరిలో వేయించారు. అనంతరం పూజలు నిర్వహించి శ్రీకృష్ణుని మూలవిరాట్ ఉత్సవమూర్తి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేపట్టారు ఉట్లు కార్యక్రమంలో గ్రామస్తులు,పెద్ద సంఖ్యలో భక్తులు చిన్నారులను చిన్ని కృష్ణుని వేషధారణలో అలంకరించి ఆలయం వద్దకు తీసుకువచ్చి పూజలో పాల్గొన్నారు. పురోహితులు అభిషేకాలుతో పాటు వేద మంత్రాలు నడుమ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. భక్తులకు దైవ దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయాల ఆయా కార్యనిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. సి రామాపురం లో మబ్బు సూర్యనారాయణ రెడ్డి, నడవలూరులో అంగరంగ వైభ వంగా రథోత్సవం నిర్వహించారు. వివిధ వేషధారణలో వేసిన చిన్నారులకు బహుమతులు అందించారు. మల్లవరం రామచంద్రారెడ్డి, మల్లవరం భారతి, కృష్ణమూర్తి అయంగా ర్ ,యన్ యోగానంద రెడ్డి, సర్పంచ్ యన్ గణపతి రెడ్డి,ముచ్చేలి భాస్కర్ రెడ్డి, గంగరామిరెడ్డి, సొరకాయలపాళ్యంలో కవితా భాస్కర్ యాదవ్, యస్ యస్ కోటి యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, సూరావారిపల్లి రామిరెడ్డి, పివిపురంలో పాలపర్తి బాబు యాదవ్, మునేంద్రబాబు, జీవరత్నం, బొప్పరాజుపల్లిలో సర్పంచ్ గోవర్థన్ యాదవ్, నాగార్జున యాదవ్, ప్రకాష్ యాదవ్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రేపటికి జగనన్న ఆరోగ్య సురక్ష షెడ్యూల్ సిద్ధం కావాలి

- 15 నుండి క్యాంపెయిన్ ప్రారంభం
- 30 నుండి వైద్య శిబిరాలు ప్రారంభం
- మెరుగైన ప్రజారోగ్యమే లక్ష్యం
- కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : ప్రజల మెరుగైన ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని అందరు అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నుండి కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు శ్రీహరి, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారులు జయలక్ష్మి, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారులు సుశీల దేవి, జిల్లా విద్యా శాఖాధికారి శేఖర్ తదితర సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలోని అందరు ఆర్డీఓ లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు 7న సాయంత్రం రాష్ట్ర అధికారులచే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుపై, సంబంధిత అధికారుల బాధ్యతల పై శిక్షణ ఉంటుందని హాజరు కావాలని సూచించారు. ఈ నెల 15 న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్యాంపెయిన్ ప్రారంభం అవుతుందని, వాలంటీర్లు క్షేత్రస్థాయిలో వారి పరిధిలోని గృహ సందర్శన చేసి ప్రజలకు ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించి యాప్‌లో ఆరోగ్య వివరాలు నమోదు చేసి, ఏఎన్ఎం, సిహెచ్‌సి వైద్య అధికారుల సందర్శన తేదీలను వారికి తెలిపి, ఈ నెల నాటికి ఆరోగ్య సురక్ష బ్రోచర్ అందిస్తారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ తేదీలు తదితర వివరాలు వాలంటీర్లు తెలిపేలా ఉండాలని, ఈ నెల 16 నుండి ఏఎన్ఎంలు గృహ సందర్శనలో అవసరమైన వారికి పరీక్షలు నిర్వ హించి రిపోర్టులు వైద్య శిబిరాల నాటికి డాక్టర్ల కు అందుబాటులో ఉండేలా సిద్ధం చేయాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్య శిబిరాలు క్షేత్ర స్థాయిలో ఈ నెల 30 నుండి ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివిధ కమిటీలతో పాటు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నుంచి ప్రత్యేక డాక్టర్లు, ఆరోగ్యశ్రీ కి సంబంధించిన డాక్టర్లు కూడా పాల్గొంటారని, ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు మూత్ర, రక్త పరీక్షలు లాంటి పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన వైద్య సహా యంతో పాటు మందులు ఇస్తారని తెలి పారు. ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం వ్యాధు లను ముందే గుర్తించి వాటికి మెడికల్ క్యాంపులు నిర్వహించి చికిత్స అందించడం, అవసరమైతే రెఫరల్ హాస్పిటల్ కు పంపి ఆరోగ్యశ్రీ అనుసంధానం చేయడం ద్వారా ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసమే అన్నారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం క్షేత్రస్థాయిలో కల్పించా లన్నారు. ఈ కార్యక్రమం మార్గదర్శ కాలు పంపామని ఆ మేరకు జిల్లాలలో మండల, మునిసిపాలిటీ వారీగా రేపటి కల్లా ఎంపీడీవోలు మున్సిపల్ కమి షనర్లు రేపటి లోపు షెడ్యూల్ ఏర్పాటుతో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్గదర్శకాలు అనుసరించి ఏర్పాట్లు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలు ఈ నెల 12 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తాసిల్దార్లు, డాక్టర్లు, సిడిపిఓ లతో కమిటీ ఏర్పాటు చేస్తామని, జిల్లా స్థాయిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిసిహెచ్ఎస్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి, వైయస్సార్ ఆరోగ్యశ్రీ అధికారులతో కమిటీ ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి, డీఈవో విశేఖర్, డిపిఎంఓ శ్రీనివాసులు, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త రాజశేఖర్ రెడ్డి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి సుశీల దేవి పాల్గొన్నారు.

భరద్వాజ తీర్థం రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భరద్వాజ తీర్థం రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ముక్కంటి ఆలయ ఆధ్వర్యంలో రూ.1.36కోట్లతో భరద్వాజ అతిథి గృహం నుంచి గంగా సదన్, కైలాస సదన్ అతిథి గృహం వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం రోడ్డు, డ్రైనేజీ పనులు చేస్తున్నా మన్నారు. ఈ పనుల్లో నాణ్యత పాటించాలని కోరారు. నాణ్యత లేకపోతే అధికా రులు, కాంట్రాక్టరుపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ నూకరత్నం, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, కాంట్రాక్టర్ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం విందూ రు గ్రామంలో నూతనంగా 13.5 లక్షలతో నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భవన నిర్మాణ పనులలో నాణ్యతను పాటించాలన్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు, రూరల్ ఎస్ఐ బ్రహ్మనాయుడు ఉన్నారు.

వైభవంగా గంగమ్మ ఆలయ మహా కుంభాభిషేకం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రాజా వీధిలో వెలసి ఉన్న శ్రీ గంగమ్మ పరమేశ్వర అమ్మవారి దేవస్థానంలో ద్వాదశ వార్షిక మహా కుంభా భిషేక పూజా కార్యక్ర మాలు ప్రారంభమ య్యాయి. అందులో భాగంగా రెండ'వ రోజు గురువారం అగ్ని మదన యాగం, మండపదేవత ఆహ్వానం, కలిశ ప్రతిష్ట హెూమాలను ఆలయ అర్చకు లు, వేద పండితులు సాంప్రదాయపద్ధగా నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్ర సాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సుగంధ ద్రవ్యాలతో శ్రీకృష్ణునికి అభిషేకం

విశాలాంధ్ర - గూడూరు : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గూడూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం శ్రీకృష్ణుడికి పలు రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, గోపూజ కార్యక్రమాలు నిర్వ హించారు. డాక్టర్ జనార్దన్ రెడ్డి, రోహిణి దంపతులు, మందిర కమిటి సభ్యులు పాల్గొన్నారు. త్యాగరాజ వీధిలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో స్వామి వారికి విశేషాలంకరణ ఏర్పాటు చేసి ఊంజల సేవ నిర్వ హించారు. భక్తులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు సేకరించారు.

భూములు జీవం కోల్పోతున్నాయి.. చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర -యర్రవారిపాళ్యం: పొలాలకు అవసరానికి మించి రసాయనాలు వాడకం తో భూమిలో పంటలకు మేలుచేసే జీవరాశి అంతరించి, భూములు నిర్జీవమ వుతున్నా యని తిరుపతి జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఎడిఎ భాస్కరయ్య తెలిపారు. 'ఆత్మ' సహకారంతో ఎర్రావారి పాళెం మండలం, కమలయ్యగారి పల్లెలో టమోటా సాగు పై ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. అధికంగా రసాయన ఎరువులు, కలుపు, పురుగు మందులు వాడకం వల్ల భూమి ఆరోగ్యం క్షీణిస్తోందని తెలిపారు. దీంతో పంటలకు పోషకాలను తీసుకొనే శక్తి తగ్గి, సాగు ఖర్చులు అధికమై రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. భూములకు కాంప్లెక్స్ ఎరువులు అధికంగా వాడకంతో భాస్వరం వంటి పోషకం భూమిలో పేరుకుపోయి, దిగుబడిపై ప్రభావం చూపే జింకు మొక్కలకు అందడం లేదని చెప్పారు. భూములకు అధికంగా పశువుల ఎరువు, పచ్చిరొట్ట, జీవన ఎరువులు వాడాలని ఆయన రైతులకు సూచించారు. దీనివల్ల భూమిలో జీవరాశి పెరిగి, గుల్లబారి, పోషకాలు మొక్కలకు బాగా అందుతాయని వివరిం చారు. సేంద్రియ ఎరువులు అధికంగా వాడకం వలన, రసాయన ఎరువుల పై ఖర్చు తగ్గించవచ్చునని చెప్పారు. దీంతో భూముల ఆరోగ్యం మెరుగుపడి, రైతుకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు, టమోటో పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు, జీవన ఎరువులు, జీవన చీడ నివారణ మందుల గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఖాదర్ బాషా, ఆర్బీకేల ద్వారా రైతులకు అందు బాటులో ఉన్న ఎరువులను (యూరియా, డిఎ పి, కాంప్లెక్స్) వినియోగించు కోవాలని కోరారు. పంట నమోదు ప్రతి ఒక రైతు వెంటనే చేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులతోపాటు గ్రామ సర్పంచ్ వెంకట రామిరెడ్డి, రైతు సంగం నాయకులు రాజా రెడ్డీ, చంగల్ రెడ్డీ, ఉద్యాన సహాయకు లు సాయి కృష్ణ, మునిశేఖర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధాకర్ , శ్రీధర్ పాల్గొన్నారు.

తుమ్మలగుంట కల్యాణ వెంకన్న ఆలయంలో వైభవంగా ఉట్లోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద జరిగే శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగం గా గురువారం ఉట్లోత్సవం వైభ వంగా జరిగింది. ముం దు స్వామి వారి గర్భాల యం లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయం ముందు ఉట్టి కట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్య క్రమంలో వేద పాఠశాల పిల్లలతో పాటు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో స్వామి వారి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రతి ఏడాది కృష్ణాష్టమికి ఆలయం వద్ద ఉట్లోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సందడే.. సందడి... తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన ఉట్లోత్స వంకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వేద పాఠశాల పిల్లల తో పాటు గ్రామానికి చెందిన యువకులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారిని ప్రోత్సహిస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రేక్షకులను ఆలోచింపజేసిన కీచక వధ

- యక్ష ప్రశ్నలతో నీతి ప్రభోధం
- మారువేశాలతో పాండవుల అజ్ఞాతవాసం

విశాలాంధ్ర - రామచంద్రాపురం: విరాట రాజు భార్యకు తమ్ముడైన కీచక వధ ప్రేక్షకులను ఆలోచింపజేసింది. వనవాసం పూర్తి చేసుకున్న పాండవులకు అరణ్యంలో ఓ నీటి కొలను దగ్గర యక్షుడు వేసిన ప్రశ్నలతో నీతి తెలియ వచ్చింది. జూద నియమం ప్రకారం 12 సంవత్సరాలు పాండవులు అరణ్యవాసం పూర్తి చేసుకోవటం మారువేశాలతో అజ్ఞాత వాసానికి వెళ్లడం ఓ ధర్మానికి నాంది పలికింది. యన్ ఆర్ కమ్మ పల్లెలో నిర్వహిస్తున్న 57వ మహాభారత ఉత్సవాలలో భాగంగా గురువారం పగటి పూట పాండవులు యక్ష ప్రశ్నలను లెక్క చేయకుండా విష నీళ్లు తాగి పడిపోవటం ధర్మరాజు ఓపికగా యక్షుడికి సమాధానాలు చెప్పటం ఓపిక పడితే విజయం సాధిస్తాం అనే నీతిని అదేవిధంగా పాండవులు విరాటుని కొలువులో మారువేశాలతో అజ్ఞాతవాసాన్ని గడపటం కీచకుడు తన అక్క సుధేష్ణాదేవి దగ్గర సైరేంద్రిగా పనిచేస్తున్న ద్రౌపదిని మోహించటం భీముడి చేతిలో సంహరించబడటం. పరాంగన పై వ్యామోహం చెందితే ప్రాణాలు పోతాయి అన్న ధర్మాన్ని తెలియజెప్పటం. వంటి ఘట్టాలను సీతాలక్ష్మి భాగవతారిణి రాగయుక్తంగా ఆలాపించి ప్రేక్షకులకు వినిపించారు. అదేవిధంగా రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు మహా భారతంలోని భీముడు ,ద్రౌపది ,కీచకుడు వంటి పాత్రలకు చక్కటి భాష్యం చెబుతూ ప్రేక్షకులను నాటకంలో లీనమయ్యేటట్టు చేశారు. అర్చకులు ఆచారి హరి ఆచారులు ద్రౌపతి సమేత శ్రీ కృష్ణ పాండవ ప్రతిమలకు పూజ లు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు పసుపు కుంకుమలతో పాటు తీర్థప్రసాదాలు అందించారు. అరవింద ఆచారి దివంగత అర్చకులు బ్రహ్మర్షి వెంకటరత్నం ఆచారి శిష్య బృందం ఆలయాన్ని నానావిధ పరిమళ పుష్పాలతో చక్కగా అలంకరించారు. తిరుపతికి చెందిన వెంకటరత్నం నాయుడు వాణి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమానికి ఉభయ దాతలుగా వ్యవహరించారు ధర్మకర్త లు రమేష్ బాబు, రవికుమార్ ,గ్రామ పెద్దలతో కలిసి భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహక గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు, గణాచార్యులు, బట్టాచార్యులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

గోకులాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ శాలలో గురువారం జరిగిన గోకులాష్టమి వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ముందు గోశాలలోని గోవులకు జరిపిన పూజా కార్యక్రమంలో పాల్గొని గోమాతకు ప్రసాదం అందించారు. అనంతరం గోశాలలోని వేణుగోపాల స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రతి ఏటా శ్రీక్రిష్ణ జన్మాష్టమి పర్వదినాన గోశాలలో నిర్వహించే వేడుకలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి హాజరై గోపూజ చేయడం ఆనవాయితీ. ఈ క్రమంలో ఆయన గోశాలకు చేరుకోగానే డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డితో పాటు ఇతర టీటీడీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గోపూజ, స్వామి దర్శన ఏర్పాట్లు చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలతో పాటు రెండు తెలుగురాష్ట్రాల్లోని ప్రజలు అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాసుని దశావతారాల్లో ఒక్కటైన శ్రీకృష్ణుని చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్టు ఆయన పేర్కొన్నారు.

విశ్వం స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు తిరుపతి పట్టణంలోని జీవకోన విశ్వం హై స్కూల్‌లో గురువారం ఘనంగా జరుపుకున్నారు.వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు, పండుగ విశిష్టతల గురించి తెలియచెప్పడం చదువులో ఒక భాగమన్నారు. శ్రీకృష్ణాష్టమి పండుగ విశిష్టత గురించి వివరించి అవగాహన కల్పించారు.పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి. పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థినీవిద్యార్థులు పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. మంచి వేషధారణలతో అలరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్, ప్రధానోపాధ్యాయుడు సుబ్రమణ్యం, ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

నల్ల గంగమ్మ వెండి కవచానికి రూ.2.50 లక్షలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం బహదూర్ పేట తెట్టు వద్ద గల నల్ల గంగమ్మ అమ్మవారి వెండి కవచానికి గురువారం ఏర్పేడు మండల టీడీపీ అధ్యక్షులు నైనారు పొన్నారావు జన్మదినం పురస్కరించుకొని ఆయన వారి కుమారులు బాలాజీ ,డాక్టర్ పృథ్వీ రూ. 2.50 లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కంఠా రమేష్ ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు.అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, దిలీప్, అనిల్ ,యాదగిరి, అర్చకులు గుణ, శంకరయ్య పాల్గొన్నారు.

'ఇండియా' కూటమికి అండగా నిలుద్దాం
- డాక్టర్ సముద్రాల బత్తెయ్య నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: 'ఇండియా' కూటమికి అండగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు పిలుపు నిచ్చారు. రాహుల్ గాంధీ పూర్తి చేసిన భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీకాళహస్తిలో గురువారం కాంగ్రెస్ పార్టీ నేతలు సంఘీభావ యాత్ర చేశారు. ఈ సందర్భంగా బత్తెయ్య నాయుడు మాట్లాడుతూ... ఇండియా కూటమి రావడానికి రాహుల్ గాంధీ 28 పార్టీల నాయకులతో సంప్రదింపులు జరుపుతూ ముందుకు పోతున్నారన్నారు. ఇది చాలా మంచి పరిణామం అన్నారు. ఇండియా కూటమిని చూసి మోదీ బెంబేలు ఎత్తుతున్నారన్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టి ఇండియా అనే పదాన్ని భారత్ గా చెప్పడం సమంజసం కాదన్నారు. ముందుగా ప్రతిపక్ష పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. బీజేపీకి ప్రజలు తగు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జానీ భాష, విజయ్ శేఖర్, నాగూరయ్య, గోపి, సురేష్, వానమ్మ, బానమ్మ పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ పట్టణ ఇన్ ఛార్జిగా గాదిపాకుల యతీష్ మాదిగ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) శ్రీకాళహస్తి పట్టణ ఇన్ ఛార్జిగా ఎంఎంవాడకు చెందిన గాదిపాకుల యతీష్ మాదిగను నియమించారు. తిరుపతి నగరంలో జరిగిన జిల్లా స్థాయి ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆ సమితి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ నియామక పత్రాన్ని యతీష్ మాదిగకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కాళహస్తి నియోజకవర్గం ఇంచార్జి ఇర్ల రాజా మాదిగ, చంద్రగిరి నియోజకవర్గ నాయకులు దారా జానకిరామ్ మాదిగ, శ్రీకాళహస్తి పట్టణ నాయకులు వెంకట ముని మాదిగ, కార్తీక్ మాదిగ, ఉదయ్ మాదిగ, ఈశ్వర్ మాదిగ, బాలరాజు మాదిగ పాల్గొన్నారు.

విశ్వభారతిలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల విశ్వభారతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంటు దేరంగుల శోభ, ప్రధానోపాధ్యాయులు దేరంగుల శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేరంగుల శ్రీధర్ శ్రీకృష్ణాష్టమి ప్రాముఖ్యతను విద్యార్థు లకు వివరించారు. అనం తరం విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపికల సాంప్రదాయ వస్త్రధారణలతో ఆటపాటలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు బాలాజీ నగర్ లో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఆ సంస్థ కార్యాలయంలో సిఆర్. రెడ్డి పేరుపై డాక్టర్ సీఆర్. రెడ్డి ఆరోగ్య సంజీవని కార్యక్రమంతో డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ రోహిణి దంపతుల సహకారంతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం 30 మందికి పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, శ్రీనివాసులు, రామ్మోహనరావు, పీఆర్ గ్రానైట్ ప్రభాకర, సతీష్ పాల్గొన్నారు.

విందూరులో పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం విందూరు గ్రామంలో గురువారం పౌష్టికాహార మాసోత్స వాలలో భాగంగా ఈ నెల ఒకటవ తేదీ నుండి 30వ తేదీ వరకూ పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ మహబూబి తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే కూరగాయలు, ఆకు కూరలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ జ్యోతి కిరణ్, వైద్యశాఖ అధికారులు, వైద్యులు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

పార్లమెంటులో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి : ఎంఆర్‌పీఎస్

విశాలాంధ్ర - గూడూరు : ఈనెల 18 నుండి 22 వరకు పార్లమెంట్ రాజ్యసభ ప్రత్యేక సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశం పెట్టాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యాచరణలో భాగంగా గూడూరు శాసనసభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ ని గురువారం స్థానిక నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గొల్లపల్లి సిసింద్రీ మాదిగ, జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ, గూడూరు నియోజక వర్గ కో ఇన్చార్జ్ పల్లిపాటి మస్తానయ్య మాదిగ, మహిళా జిల్లా అధ్యక్షురాలు మాసారం విజయలక్ష్మి మాదిగ, మంద మల్లికార్జున్ మాదిగ పాల్గొన్నారు.

తెలుగుగంగ స్థలం కేసులో ప్రభుత్వానికి అనుకూలంగా హైకోర్టు తీర్పు

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు పట్టణం వారపు సంతకు పక్కనే ఉన్న తెలుగుగంగ స్థలానికి సంబంధించి కొనసాగిన కేసులో ప్రభుత్వానికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చిందని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. గురువారం సత్యవేడు అటవీ శాఖ అతిథి భవనంలో తెలుగుగంగ స్థలంపై జరిగిన కేసులో ప్రభుత్వానికి అనుకూలంగా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మీడియా సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ భవనం, వ్యవసాయ గొడౌన్ నిర్మించడానికి వారపు సొంత పక్కనే గంగ స్థలాన్ని రెవెన్యూ అధికారులు ప్రతిపాదించదచారన్నారు. భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం ఒక కోటి రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు.సర్వే నెంబరు 352/8ఏ లో ఒక ఎకరా 10 సెంట్లు 2019లో కేటాయించినట్టు ఆయన పేర్కొన్నారు.ఇందుకు సంబంధించి తెలుగుగంగ ఉన్నతాధికారులు, అప్పటి కలెక్టర్ కూడా అనుమతులు ఇచ్చినట్టు ఆయన గుర్తు చేశారు. అయితే అప్పటికే టిడిపికి చెందిన మాజీ ఓ స్థానిక ప్రజాప్రతినిధి సొంత స్థలంలా ఈ స్థలం చుట్టూ ప్రహరీ అక్రమంగా నిర్మించు కోవడంతో వీటిని రెవిన్యూ అధికారులు పోలీసు బలగాలతో కూల్చివేశారన్నారు. అయితే తెలుగు గంగస్థలం మాదే అంటూ 2019లోనే హైకోర్టులో కేసు వేశారన్నారు.ఈ నేపథ్యంలో యధాపూర్వ స్థితిని కొనసాగించాలంటే న్యాయస్థానం ఆదేశించడంతో అంబేద్కర్ భవనానికి, వ్యవసాయ గిడ్డంగికి మంజూరైన నిధులు వెనక్కి వెళ్లాయన్నరు. ఈ క్రమంలో హైకోర్టులో కేసు నడుస్తుండగా స్థానికంగా ఉన్న అంబేద్కర్ నేతలు వివాద స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. సమాచారం అందుకున్న తాను దీనిపై వివాదం ముందరకుండా, కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని భావించి అంబేద్కర్ నేతలతో మాట్లాడి విగ్రహాన్ని స్థలం నుంచి తీసివేసి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భద్రపరిచినట్టు ఆయన గుర్తు చేశారు. గంగస్థలం కేసులో సమర్థవంతంగా వాదనలు,ఆధారాలు సమర్పించడం వల్ల మూడేళ్ల తర్వాత ప్రభుత్వానికి అనుకూలంగా హైకోర్టు తీర్పునిస్తూ స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి దాఖలు చేసిన రిట్ పిటిషన్ను డిస్మిస్ చేసిందన్నారు.అయితే సాయి గంగాకాలవ భూసేకరణ సంబంధించి మాజీ స్థానిక ప్రజాప్రతినిధికి అందాల్సిన పరిహారం కూడా కోర్టులో డిపాజిట్ చేసినట్టు ల్యాండ్ ఆక్విజేషన్ అధికారులు కోర్టులో తెలిపారు అన్నారు. అయినా గంగ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకోవడంతో వివాదం కోర్టుకు ఎక్కడంతో అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమిపూజ చేయలేకపోయినట్టు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అయితే అభివృద్ధికి సంబంధించి ప్రతిపక్ష పార్టీ నేతలు కూడా సహకరించాలి తప్ప, అడ్డు పడకూడదని హితవు పలికారు.తద్వారా అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ భవనాన్ని నిర్మించడానికి తలపెట్టినప్పుడు ఎటువంటి హక్కు లేని స్థలంపై మాజీ స్థానిక ప్రజాప్రతినిధి కోర్టును ఆశ్రయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలో అభివృద్ధి విషయంలో సహకరించాలని ఆయన కోరారు. కాగా తెలుగుగంగ స్థలం కేసులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునిచ్చిన నేపథ్యంలో స్థలంలో పార్కింగ్ చేసిన వాహనాలను అక్కడి నుంచి తీసివేయడానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు అధికారులను కోరారు. తదనంతరం సిఐ శివకుమార్ రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,స్థానిక తహసిల్దార్ షేక్ జరీనా,ఆర్ఐ కిరణ్ కుమార్ తదితరులు బృందం వారపు సంత పక్కనే ఉన్న గంగస్థలాన్ని పరిశీలించారు. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి వాహనాలు నిలపకుండా తగు చర్యలు చూసుకుంటామని తహసిల్దార్ షేక్ జరీనా స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సురుటపల్లి ఆలయ ఛైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, నాగలాపురం వైసీపీ కన్వీనర్ అపరంజి రాజు, మండల వ్యవసాయ సలహా ఛైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, వైసీపీ నేతలు మాజీ సర్పంచ్ గోవిందస్వామి,రమణ, పునీత్ కుమార్, రాబిన్, శ్రీరాములు రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జోసఫ్, వరదయ్యపాలెం మండలం సచివాలయ కన్వీనర్ చిన్న, బందెల సురేష్ సీఐ శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.